క్లుప్తంగా

హైస్కూల్‌కు కంప్యూటర్, ప్రింటర్ వితరణ

కె.కోటపాడు: చౌడువాడ హైస్కూల్‌కు కంప్యూటర్‌తోపాటు ప్రింటర్‌ను పూర్వ విద్యార్థి గణపతిరాజు నరసింహరాజు వితరణగా అందించారు. రూ.50 వేలతో వీటిని కొనుగోలు చేసి హెచ్ఎం ఈర్లి అప్పారావుకు సోమవారం ఆయన అందించాడు. ఉపాధ్యాయులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

అజోల్లాతో కలుపు మొక్కల నివారణ



అజోల్లాపై రైతులకు అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

మాకవరపాలెం: అజోల్లా నాచుమొక్కలతో పొలాల్లో కలుపును నివారించొచ్చని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కవిత, సుదర్శన్, ఈశ్వరమ్మ, అప్పారావు తెలిపారు. మండలంలోని నారాయణరాజుపేట, జంగాపల్లిలో సోమవారం రైతులకు అజోల్లా గడ్డి మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇవి పెరిగిన అనంతరం పొలాల్లో కలుపును నివారించడమే కాకుండా యూరియాకు బదులుగా నత్రజని స్వీకరిస్తుందన్నారు. కోళ్లకు, పశువులకు కూడా దాణాగా వేయొచ్చన్నారు.

గ్రంథాలయ పితామహుడికి నివాళి



గ్రంథాలయ పితామహుడు వెంకటరమణయ్యకు నివాళులర్పిస్తున్న దృశ్యం

గొలుగొండ: గ్రంథాలయ పితామహుడు, ప్రముఖ స్వాతంత్ర్య పోరాట యోధుడు అయ్యంకి వెంకటరమణయ్య జయంతి కార్యక్రమం స్థానిక గ్రంథాలయంలో సోమవారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలతో విద్యార్థులు, పాఠకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి రాజుబాబు మాట్లాడుతూ వెంకట రమణయ్య వల్లే ఈ రోజు అన్ని ప్రాంతాల్లో గ్రంథాలయాలు వెలిశాయని, వీటి వల్ల లక్షలాది మంది విజ్ఞానాన్ని పెంపొందించుకుంటున్నారని కొనియాడారు. అటువంటి మహనీయుడిని ప్రతి ఒక్కరూ గౌరవించుకోవాలని తెలిపారు.

చురుగ్గా దివ్యాంగ విద్యార్థుల గుర్తింపు నమోదు



యాప్‌లో నమోదు చేస్తున్న ప్రత్యేక ఉపాధ్యాయులు

గొలుగొండ: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న దివ్యాంగ విద్యార్థుల గుర్తింపు నమోదు చురుగ్గా సాగుతోంది. ప్రతీ పాఠశాలకు వెళ్లి ప్రత్యేక ఉపాధ్యాయులు మొబైల్ యాప్‌లో నమోదు చేస్తున్నారు. సోమవారం గొలుగొండ, ఏఎల్ పురం జెడ్పీ హైస్కూల్లో హెచ్ఎం వానపల్లి నాగభూషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఏపీ సమగ్ర శిక్ష సహిత విద్యా విభాగం ఆధ్వర్యంలో ఎన్‌సీఈఆర్టీ రూపొందించిన స్క్రీనింగ్ యాప్ ఉపయోగిస్తున్నామని సంబంధిత విభాగం జిల్లా సమన్వయకర్త శంకుంతల దేవి తెలిపా రు. ఇప్పటి వరకు మండలంలో 140 మంది దివ్యాంగ విద్యార్థులను గుర్తించామన్నారు. ప్రత్యేక ఉపాధ్యాయుడు తమ్మిల మాణిక్యం, ఉపాధ్యాయలు పాల్గొన్నారు.

ఇంటింటా ఓటర్ల సర్వేలో ఇతరులు వద్దు

నాతవరం: ఎన్నికల కమిషనర్ ఆదేశాలు అనుసరించి ఇంటింటా ఓటర్లు సర్వే చేయాలని తహసీల్దార్ ఎస్.ఎస్.వి. శ్రీనివాస్ నాయుడు తెలిపారు. సోమవారం మాధవనగరం, ఉటమల్ల, తాళ్లపాలెం, వల్సంపేట గ్రామాల్లో ఇంటింటా సర్వేను ఆయన తనిఖీలు చేశారు. నిబంధనల ప్రకారం ఓటర్ల జాబితాలో తప్పొప్పులను సరి చేయాలని బీఎల్వోలకు సూచించారు. ఇంటింటికీ వెళ్లేటప్పుడు వెంట వలంటీర్లు గానీ రాజకీయ పార్టీ నాయకులను రాకుండా చేయాలన్నారు. ఈ విషయంలో తగు జాగ్రత్తలు పాటించకపోతే కమిషనర్ తీసుకునే చర్యలకు బాధ్యులవుతారన్నారు. క్షేత్ర స్థాయిలో ఓటర్ల సందేహాలను నివృత్తి చేశారు. నెట్ సిగ్నిల్స్ లేక చాలా ఇబ్బందిగా ఉంటుందని సిబ్బంది తహసీల్దార్ ఎదుట వాపోయారు. ఈ విషయం కలెక్టరు దృష్టిలో ఉంచామని తెలిపారు.

జగనన్న సురక్ష సూపర్ సక్సెస్

ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ



వల్సంపేటలో సర్టిఫికెట్లు అందిస్తున్న ఎంపీపీ లక్ష్మణమూర్తి, తహసీల్దార్ నాయుడు



గజపతినగరం సచివాలయంలో సర్టిఫికెట్లు అందజేస్తున్న ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ

చోడవరం: సమస్యలు సత్వర పరిష్కారానికే ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతంగా నిర్వహిస్తున్నామని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ అన్నారు. రెండు గ్రామ సచివాలయాల్లో సోమవారం జగనన్న సురక్ష గ్రామసభల్లో ఆయన పాల్గొన్నారు. గవరవరంలో 610, గజపతినగరంలో 496 అర్జీలను పరిష్కరించి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ధర్మశ్రీ మాట్లాడుతూ ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలనే ఏకై క ఆశయంతో ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. గతంలో ఎటువంటి సర్టిఫికెట్లు కావాలన్నా, కార్యాలయాల చుట్టూ తిరిగి ప్రజలు చాలా ఇబ్బందులు పడేవారని, ఇప్పుడు అవేవి లేకుండానే నేరుగా ప్రజల వద్దకు వచ్చి ఇస్తున్నారన్నారు. ఎంపీపీ గాడి కాసు, ఏఎంసీ చైర్మన్ ఏడువాక సత్యారావు, తహసీల్దార్ తిరుమల రావు, ఎంపీడీవో చైతన్య, మండల పరిషత్ సూపరింటెండెంట్ అమ్మాజి, సర్పంచ్‌లు మళ్ల శ్రీనువాసరావు, దేముడమ్మ, ఏసీఎస్ కన్వీనర్ పతివాడ అప్పారావు, వైస్ ఎంపీపీలు బుద్ధ గంగరాజు, బైన కుమారి ఈశ్వరరావు, వైఎస్సార్‌సీపీ మండల నాయకులు చప్పగడ్డ శ్రీనివాసరావు, చప్పగడ్డ అర్జునరావు, హిస్టరీ అకాడమీ డైరెక్టర్ తంగుడుబిల్లి జగ్గారావు, మండల అధ్యక్షుడు దొడ్డి వెంకట్రావు పాల్గొన్నారు.

నాతవరం: ప్రజలకు ఉచితంగా సేవలు అందించేందుకు జగనన్న సురక్ష కార్యక్రమం చక్కటి అవకాశమని ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి అన్నారు. గుమ్మడిగొండ, వల్సంపేట సచివాలయాల్లో సోమవారం జగనన్న సురక్ష గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. గడపగడప నిధులతో మండలంలో అభివృద్ధి పనులు చేస్తున్నా మన్నారు. తహసీల్దార్ ఎస్.ఎస్.వి. శ్రీనివాస్‌నాయుడు, ఎంపీడీవో హనుమంతరావు, వల్సంపేట, మాధవనగరం, గుమ్మడిగొండ, వెదురుపల్లి సర్పంచులు ఇట్టంశెట్టి శ్యామల, సోమల చింతల్లి, పంచాడ పాప, కాళ్ల సరస్వతి, వైఎస్సార్‌సీపీ జిల్లా కమిటీ సభ్యులు ఇట్టంశెట్టి శ్రీనువాస్, సిద్దాబత్తుల వెంకటరమణ, ఎంపీటీసీలు సుర్ల పాపయ్యమ్మ, పల్లి భీమయ్యమ్మ, వ్యవసాయ సలహా మండలి కమిటీ చైర్మన్ నూకరాజు, ఈవోపీఆర్డీ చినబాబు, డీటీ చైన్లు పాల్గొన్నారు.

కె.కోటపాడు: రాష్ట్ర ప్రజలకు మేలు కలిగించేలా సీఎం జగన్ సంక్షేమ పాలనను అందిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు, జెడ్పీటీసీ ఈర్లె అనురాధ, ఎంపీపీ జగన్‌మోహన్ అన్నారు. వారాడలో సర్పంచ్ లెక్కల నాగ విజయలక్ష్మి, వి.సంతపాలెంలో లెక్కల దేవీలత ఆధ్వర్యంలో సోమవారం జగనన్న సురక్ష శిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ, ఎంపీపీ మాట్లాడుతూ ఇంకా అర్హులుగా ఉండి సంక్షేమ పథకాలు అందని పక్షంలో జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా లబ్ధి కలగనున్నట్లు తెలిపారు. వారాడలో 267, వి.సంతపాలెంలో 224 మంది లబ్ధిదారులకు ధ్రువపత్రాలు పంపిణీ చేశారు. వైస్ ఎంపీపీ లెక్కల నాగ విజయలక్ష్మి, సర్పంచ్ వంటాకు అప్పాజి, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం మండలాధ్యక్షుడు గొర్రుపోటు వెంకటరావు, లెక్కల దేముడునాయుడు, మండల ప్రత్యేకాధికారి నాగలక్ష్మి, సచివాలయాల కన్వీనర్ ఏటుకూరి రాజేష్, తహసీల్దార్ జె.రమేష్‌బాబు, ఎంపీడీవో శచీదేవి, ఈవోపీఆర్డీ ప్రసాద్, డీటీ రమేష్ పాల్గొన్నారు.

దేవరాపల్లి: మండలంలో జగనన్న సురక్ష కార్యక్రమం సూపర్ సక్సెస్ అయ్యిందని ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి, జెడ్పీటీసీ కర్రి సత్యం అన్నారు. సోమవారం స్థానిక గ్రామ సచివాలయం–1 పరిధిలో 105 మందికి, సచివాలయం–2 పరిధిలో 579 మందికి సర్టిఫికెట్లను జారీ చేశారు. సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ, ఎంపీటీసీ మొల్లి కృష్ణమూర్తి, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు బూరె బాబూరావు, జేసీఎస్ మండల కన్వీనర్ కె.వి.రమణ వీటిని అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ, జెడ్పీటీసీ మాట్లాడుతూ పైసా రుసుం లేకుండా 11 రకాల ధ్రువపత్రాలను అందించడం దేశ చరిత్రలోనే గొప్ప విషయమన్నారు. బూరె బాబూరావు మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం నిత్యం పరితపించే సీఎం జగన్‌ను ఆశీర్వదించాలని కోరారు. కె.వి.రమణ మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమాభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న సీఎం జగన్ కు అండగా నిలవాలని కోరారు. ఎంపీడీవో సిహెచ్. సుబ్బలక్ష్మి, తహసీల్దార్ ఎం. లక్ష్మి, ఇన్‌చార్జి ఈవోపీఆర్డీ జి. సంతోషి నళిని, పంచాయతీ సెక్రటరీ శ్రీనివాసరావు, వార్డు మెంబర్లు గాలి సూర్యలక్ష్మి, కొల్లి ఈశ్వరరావు, బందం అప్పలరాజు, గొర్రుపోటు రమాదేవి, గుల్లేపల్లి మురళీ, ఆతవ మహేష్, జ్వాల, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

చీడికాడ: ఏ ఒక్కరూ నష్టపోకూడదని ప్రతి ఇంటికి వలంటీర్లు వెళ్లి వారి సమస్యను తెలుసుకుని, వెంటనే వారికి అవసరమైన ధ్రువపత్రాలు జారీ చేయడం చరిత్రాత్మకమని ఎంపీపీ కురచా జయమ్మ తెలిపారు. సోమవారం కోనాంలోని జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. గ్రామంతోపాటు ఖండివరం ప్రజల నుంచి వివిధ సమస్యలపై వచ్చిన 1,247 దరఖాస్తులకు సంబంధించిన ధ్రువపత్రాల జారీని ఆమె పరిశీలించారు. పలువురు లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందించారు. తహసీల్దార్ బి.వి.రాణి, సర్పంచ్ సలుగు ఈశ్వరమ్మఅప్పలనాయుడు, వైస్ ఎంపీపీ కిముడు చిన్నమ్మలు, ఎంపీడీవో జయప్రకాష్, మండల సచివాలయాల కన్వీనర్ ఈర్లె చైతన్య, నాయకులు సలుగు అప్పలనాయుడు, మట్టా బాబూరావు, కిముడు సన్యాసిరావు పాల్గొన్నారు.



లబ్ధిదారుకు ధ్రువపత్రం అందిస్తున్న అధికారులు



దేవరాపల్లిలో సర్టిఫికెట్లను అందజేస్తున్న ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి, జెడ్పీటీసీ కర్రి సత్యం



వారాడలో లబ్ధిదారులకు ధ్రువపత్రాలను అందిస్తున్న అనురాధ, జగన్‌మోహన్

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

'గడపగడప'లో ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్



లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్

నర్సీపట్నం: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ పేర్కొన్నారు. వేములపూడిలో సోమవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆయన ఇంటింటికీ వెళ్లి నాలుగేళ్లలో ఆయా కుటుంబాలకు చేకూర్చిన లబ్ధిని వివరించా రు. సంక్షేమ పథకాల బుక్ లెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్థిక అసమానతలను తొలగించడమే సంక్షేమ పథకాల ముఖ్య ఉద్దేశమన్నారు. అన్ని వర్గాల సంక్షేమం దిశగా సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పని చేస్తున్నారన్నారు. రాజకీయ ప్రాధాన్యం కలిగిన ఈ గ్రామంలో తొలుత ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎంపీపీ సుర్ల రాజేశ్వరి, ఎంపీటీసీ బోళం వెంకటేష్, పార్టీ మండలాధ్యక్షుడు సుర్ల సత్యనారాయణ, పార్టీ నాయకులు గుడివాడ లోవ రాజు, పీఏసీఎస్ అధ్యక్షుడు మురళీ, తహసీల్దార్ అన్నాజీరావు, సీడీపీవో మేరీ సువార్త, ఏవో రమణ బాబు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పట్టాలు ఇవ్వాలని సాగుదారుల ధర్నా

నర్సీపట్నం: అటవీ, బంజరు భూములను సాగు చేసుకుంటున్న వారికి హక్కు పట్టాలు మంజూరు చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం.రామునాయుడు ప్రభుత్వాన్ని కోరారు. సీపీఐ ఆధ్వర్యంలో సాగుదారులు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఆర్డీవో కార్యాలయానికి చేరుకుని ఆర్డీవో హెచ్.వి.జయరాంకు వినతి పత్రం అందజేశారు. వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా అధ్యక్షుడు కొండలరావు, రాధ, గురుబాబు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది



గుల్లేపల్లిలో అవగాహన కల్పిస్తున్న రాజు

మాడుగుల రూరల్: కలుషిత నీటి వల్ల డెంగ్యూ, మలేరియా, వంటి సీజనల్ వ్యాధులు ప్రబలుతాయని, కె.జె.పురం పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ ఎల్. శివప్రసాదుపాత్రుడు తెలిపారు. డెంగ్యూ నివారణ మాసోత్సవాల్లో భాగంగా సోమవారం మాడుగుల, కె.జె.పురం, తదితర చోట్ల ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ నిల్వ నీటితోపాటు కప్పులు, టైర్లు, ఫ్రిజ్ వెనుకభాగంలో దోమలు వృద్ధి చెందుతాయని, వీటిని ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని ప్రజలకు సూచించారు. ఖాళీ కొబ్బరిబొండాలు, రుబ్బరోలులో నీటి నిల్వలు లేకుండా చేసుకోవాలన్నారు. వైద్యాధికారి కె. లీలా ప్రసాదు, ఎంపీహెచ్ఈవో పి. రామారావు, ఆరోగ్య పర్యవేక్షకుడు వెంకటరావు, ఆరోగ్య సహాయకుడు నీలాంబరం, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కె.కోటపాడు: ప్రస్తుతం కళ్ల కలక వ్యాప్తి నేపథ్యంలో ఆరోగ్య జాగ్రత్తలను పాటించాలని చౌడువాడ పీహెచ్‌సీ హెల్త్ అసిస్టెంట్ డి.ఎస్.ఎన్.రాజు తెలిపారు. గుల్లేపల్లిలో ప్రజలకు సీజనల్ వ్యాధులతోపాటు కళ్ల కలక వ్యాప్తిపై అవగాహన కల్పించారు. కళ్ల కలకలు మూడు రోజుల పాటు ఉంటుందని, దీని బారిన పడ్డ వారికి వస్తువులను ప్రత్యేకంగా ఉంచాలని, కళ్లను ఎక్కువగా నలపకుండా, మెత్తని వస్త్రంతో ఎప్పటికప్పుడు శుభ్రపర్చుకోవాలని సూచించారు.

స్పందన అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

ఆర్డీవో హెచ్.వి.జయరాం



ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న ఆర్డీవో జయరాం

నర్సీపట్నం: స్పందనలో వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని ఆర్డీవో హెచ్‌వి.జయరాం అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన డివిజన్ స్థాయి స్పందనలో ఆయన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. భూసమస్యలపై అధికంగా అర్జీలు వచ్చాయి. స్పందన ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యం వహించకూడదన్నారు. ఒకే సమస్యపై పదే పదే స్పందనకు రాకుండా అధికారులు బాధ్యత తీసుకుని సమస్యలను పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. స్పందనలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

30న 'గడపగడప'కు ముగింపు సభ

విజయవంతం చేయాలని
ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ పిలుపు

చోడవరం/రోలుగుంట/రావికమతం: చోడవరం హైస్కూల్ గ్రౌండ్‌లో ఈ నెల 30న గడపగడపకు మన ప్రభుత్వం ముగింపు సభను విజయవంతం చేయాలని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ పిలుపునిచ్చారు. చోడవరం, రోలుగుంట, రావికమతం మండల పరిషత్ సమావేశ మందిరాల్లో వేర్వేరుగా సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ శ్రేణులతో ఆయన సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ చోడవరం నియోజకవర్గంలో 120 పంచాయతీల్లో విజయవంతంగా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ప్రజలకు ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడిందని, నేరుగా ఇంటింటికీ వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కరించామన్నారు. ఈ కార్యక్రమం విజయ వంతం కావడంతో ముగింపు భారీ బహిరంగ సభను నిర్వహించ తలపెట్టామన్నారు. పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చేలా పార్టీ కార్యకర్తలంతా కృషి చేయాలని టీటీడీ చైర్మన్, వైఎస్సార్‌సీపీ రీజనల్ కో ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డితోపాటు జిల్లాలో మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొంటారన్నారు. చోడవరం ఏఎంసీ చైర్మన్ ఏడువాక సత్యారావు, ఎంపీపీ గాడి కాసు, వైస్ ఎంపీపీలు బుద్ద గంగరాజు, బైన కుమారిఈశ్వరరావు, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు నాగులాపల్లి రాంబాబు, డాక్టర్ బండారు సత్యనారాయణ, రావికమతం ఎంపీపీ పైల రాజు, పార్టీ నాయకులు, రోలుగుంట ఎంపీపీ యర్రంశెట్టి శ్రీనివాసరావు, పార్టీ మండలాధ్యక్షుడు మద్దు అప్పలనాయుడు, పార్టీ సీనియర్ నాయకుడు పోతల లక్ష్మీ శ్రీనివాస్, రోలుగుంట పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు చెట్టుపల్లి వెంకట్రావు పాల్గొన్నారు.

అప్పలనాయుడు మృతి పార్టీకి తీరని లోటు



అప్పలనాయుడు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న విప్ ధర్మశ్రీ

బుచ్చెయ్యపేట: దిబ్బిడి మాజీ ఎంపీటీసీ, వైఎస్సార్‌సీపీ మండల ముఖ్య నాయకుడు జెర్రిపోతుల అప్పలనాయుడు మృతి పార్టీకి తీరని లోటని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ తెలిపారు. సోమవారం అప్పల నాయుడు సంతాపసభ దిబ్బిడిలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విప్ ధర్మశ్రీ ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రైతు సంఘం నాయకుడిగా పలు గ్రామాల్లో వివాదాలకు పరిష్కారం చూపేవారన్నారు. అతడి మృతి ఎర్రవాయి ప్రాంత ప్రజలకు తీరని లోటన్నారు. బాధిత కుటుంబ సభ్యులకు పార్టీ అండగా ఉంటుందన్నారు. పార్టీ మండలాధ్యక్షుడు కె. అచ్చింనాయుడు, జెడ్పీటీసీ దొండా రాంబాబు, ఎంపీపీ దాకవరపు నాగేశ్వరదేవి, వైస్ ఎంపీపీలు దొండా లలితా నారాయణమూర్తి, గొంపా చినబాబు, సర్పంచ్ పెదిరెడ్ల మాణిక్యం, మాజీ సర్పంచ్ గొంపా అప్పారావు, రామారావు, భూషణం పాల్గొన్నారు.

పల్లె ముంగిటకే సంక్షేమం జగనన్నకే సాధ్యం

గడపగడపకు మన ప్రభుత్వంలో
డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు



సచివాలయ భవనం ప్రారంభిస్తున్న డిప్యూటీ సీఎం బూడి



సంక్షేమ పథకాలు వివరిస్తున్న డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు

మాడుగుల: పల్లె ముంగిటకే సంక్షేమ పథకాలు అందించడం జగనన్నకే సాధ్యమైందని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అన్నారు. సోమవారం మండలంలోని ఎల్.పోన్నవోలు పంచాయతీలో గ్రామంతోపాటు ఎల్.కె. గదబవీధి, ఓంద్రువీధి, ఎల్.కృష్ణాపురం, నరసయ్యపేట (దిబ్బారు), ఒంటి మామిడిపాలెం గిరి గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించారు. వర్షాన్ని సైతం లెక్క చేయకుండా సర్పంచ్ చిన్ని ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గొడుగులతో డిప్యూటీ సీఎం ఇంటింటికీ తిరిగి సంక్షేమ పథకాలు వివరించారు. ఎల్. పొన్నవోలులో ఎలాంటి ఆధారం లేని వృద్ధురాలు గెద్దం దేముడమ్మ పాటు మరో ఇద్దరు వృద్ధులకు ఆర్థిక సాయం అందజేశారు. కింతలి వల్లాపురంలో ఇద్దరు చిన్నారులకు రూ.60 వేలు విలువ చేసే రెండు వినికిడి యంత్రాలు అందజేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు.

రూ.86 లక్షలతో అభివృద్ధి పనులు

రూ.40లక్షలతో నిర్మించిన నూత సచివాలయ భవనం, రూ.21 లక్షలతో నాడు నేడులో భాగంగా చేపట్టిన పాఠశాల భవనాలతోపాటు ప్రహరీ నిర్మాణానికి శిలాఫలకం డిప్యూటీ సీఎం ఆవిష్కరించారు. ఇక్కడే మహాత్మాగాంధీ, సర్వేపల్లి రాధాకృష్ణ, సరస్వతి దేవి విగ్రహాలకు పూలమాలలు వేసి విద్యార్థులతో ప్రారంభించారు. నరసయ్యపేట గిరిజన ఆశ్రమోన్నత పాఠశాలలో రూ. 25 లక్షల నాడు – నేడు పనుల శిలాఫలకం ఆవిష్కరించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అన్నప్రాసన చేశారు. గర్భిణుల సీమంతాల్లో పాల్గొని ఆశీర్వదించారు.

రూ.1.20 కోట్లతో ఇంటింటికీ కుళాయిలు

జలజీవన్ మిషన్‌లో భాగంగా పంచాయతీలో రూ.1.20 కోట్లతో ఇప్పటికే నాలుగు గ్రామాలకు ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటు చేశామని, మరో రెండు గ్రామాల్లో పనులు చేస్తున్నామన్నారు. ఇల్లు లేనివారికి ఇల్లు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. సర్పంచ్ వేగేసిన ప్రభాకరరాజు చిన్ని, వైస్ ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకట రాజారామ్, జెడ్పీటీసీ కిముడు రమణమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు తాడి దొరబాబు, గంటమళ్ల దేముడబ్బాయి, గండిపడాల శ్రీను, జె.లక్ష్మణరావు, ఎదిరి ఈశ్వరరావు, ఎస్.గంగ రాజు, కె.పల్లేషు, సుర్ల సోంబాబు, ఆర్. సన్యాసిరావు, వి.అప్పారావు, కె.అప్పారావు, ఓంద్రు దేవాలు, రాజబాబు, కొదం రమణ పాల్గొన్నారు.

నేడు చీడిపల్లిలో 'గడపగడపకు'

చీడికాడ: చీడిపల్లి పంచాయతీలో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వ హించనున్నట్టు వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు గొల్లవిల్లి రాజుబాబు తెలిపారు. ఉదయం 7 గంటలకు డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు పాల్గొంటారని, పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని కోరారు.

ప్రజల మన్ననలు పొందేలా సేవలు



ఉపాధ్యాయులను సత్కరిస్తున్న వైస్ ఎంపీపీ మైనం శ్రీనాగగోపి

నాతవరం: ప్రజలు మన్ననలు పొందేవిధంగా ప్రతి ఉద్యోగి పని చేస్తే ఎల్లప్పుడూ సమాజంలో గుర్తింపు ఉటుందని వైస్ ఎంపీపీ మైనం శ్రీనాగగోపి అన్నారు. చమ్మచింత పాఠశాలలో పని చేసి బదిలీ అయిన ప్రధానోపాధ్యాయుడు కాశపు సత్యనారాయణ, ఉపాధ్యాయుడు వి.ధనుంజయలను సోమవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ మాట్లాడుతూ 2015 నుంచి ఇంతవరకు 90 మంది విద్యార్థులు నవోదయ, మోడల్ స్కూల్, కేజీబీవీల్లో సీట్లు పొందారన్నారు. ఇక్కడ పాఠశాలలో విద్యార్థుల ప్రవేశాలకు విశేష కృషి చేశారన్నారు. సర్పంచ్ వెలకాడ కొండబాబు, ఉప సర్పంచ్ అప్పన దివాణం, నాతవరం పీఏసీఎస్ డైరెక్టరు అప్పన సత్యనారాయణ వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ మండల శాఖ అధ్యక్షుడు చంటి, విద్యా కమిటీ చైర్మన్ రాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షలో 2,017 అర్జీల పరిష్కారం



గొంపలో ధ్రువపత్రాలందిస్తున్న దృశ్యం

రావికమతం: రెండు గ్రామ సచివాలయాల్లో జగనన్న సురక్ష గ్రామసభలు నిర్వహించారు. గొంపలో 1,202, మరుపాకలో 815 అర్జీలను పరిష్కరించి ధ్రువపత్రాలందించారు. గొంపలో ఎంపీడీవో వెంకన్నబాబు, మరుపాకలో తహసీల్దార్ మహేశ్వరరావు, సర్పంచ్‌లు లావణ్య, గోవింద్ పాల్గొని వీటిని అందించారు.

మాడుగుల రూరల్: జగనన్న సురక్ష సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దారు పి.వి.రత్నం కోరారు. సోమవారం జాలంపల్లిలోని జగనన్న సురక్షసభలో ఆయన 200 మందికి ధ్రువపత్రాలను అందించారు. సర్పంచ్ గణతూరి దార మల్లేశ్వరి, చిన్ని, ఉప సర్పంచ్ బోర లక్ష్మి, చిన్న, పంచాయతీ కార్యదర్శి జగన్నాథరావు పాల్గొన్నారు.

పారదర్శకతకు ఇంటింటి ఓటరు సర్వే

స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనిత



మెరక రామచంద్రపురంలో ఓటరు సర్వేను పర్యవేక్షిస్తున్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనిత

కె.కోటపాడు: ఓటరు జాబితాల్లో తప్పొప్పులు లేకుండా ఉండేందుకు వచ్చే నెల 21వ తేదీ వరకు బీఎల్వోలు ఇంటింటి ఓటర్ సర్వే చేస్తున్నట్లు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ డి.అనిత తెలిపారు. కింతాడ పంచాయితీ మెరక రామచంద్రపురంలో ఇంటింటా ఓటరు సర్వేను సోమవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒకే గ్రామంలో వేరు వేరు చోట్ల ఉంటున్న కుటుంబ సభ్యులను ఒకే డోర్ నంబర్ కిందకు తీసుకువచ్చి వారికి ఒకే బూత్‌లో ఓట్లు కల్పించేలా చర్యలను తీసుకోవాలని సూచించారు. వీటితోపాటు 18 ఏళ్లు నిండిన వారికి ఓటుహక్కు కల్పించాలని, శాశ్వతంగా వలస వెళ్లిన, మరణించిన వారి ఓట్లను గుర్తించి వారి కుటుంబ సభ్యులకు సమాచారం తొలగించాలన్నారు. డిప్యూటీ తహసీల్దార్ డి.రమేష్‌బాబు, ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ జె.త్రిమూర్తులు పాల్గొన్నారు.

తహసీల్దారు కార్యాలయం వద్ద ఆందోళన

మాడుగుల రూరల్: ఉరలోవ కొండ చుట్టూ గతంలో పట్టాలు ఇచ్చిన వారందరికీ ఆన్‌లైన్ చేయాలని సీపీఎం ఆధ్వర్యంలో దళితులు, గిరిజనులు సోమవారం స్థానిక తహసీల్దారు కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు డి. వెంకన్న, జిల్లా కమిటీ సభ్యుడు కె. గోవిందరావు మాట్లాడుతు రావికమతం మండలం కోమిరి, మాడుగుల మండలం వి.జెపురం గ్రామాల్లో 500 మందికి తప్పుడు సర్వే నంబర్లతో పాస్‌బుక్‌లు ఇచ్చారని వాపోయారు. పదేళ్ల నుంచి పట్టాలు పొందిన పేదలు కార్యాలయం చుట్టు తిరుగుతున్నారని, ఎంతో మంది తహసీల్దార్లు మారినా వీరి సర్వే నంబర్లు సరిచేసి ఆన్‌లైన్ చేయడం లేదని ఆరోపించారు. తహసీల్దారు పి.వి.రత్నం వచ్చి ఈ సమస్యను రెండు మాసాల్లో పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో నిరసన విరమించారు. ఇరటా నర్సింహమూర్తి, కె.భవానీ పాల్గొన్నారు.

ఏ. కొత్తపల్లిలో గ్రామసభ నేడు

దేవరాపల్లి: ఏ. కొత్తపల్లిలో మంగళవారం గ్రామసభను నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సిహెచ్. సుబ్బలక్ష్మి, ఇన్‌చార్జి ఈవోపీఆర్డీ జి. సంతోషి నళిని తెలిపారు. గ్రామంలో చెరువుగట్టు సమస్యపై స్థానికులు కొందరు కోర్టుకు వెళ్లడంతో కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ గ్రామసభ నిర్వహిస్తున్నామన్నారు. గ్రామస్తులంతా విధిగా హాజరు కావాలని కోరారు.